క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న అద్దె వాహన యజమానులు

గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియా అద్దె వాహనాల యజమానుల సంఘం అధ్యక్షుడు తోట సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా అతడి కుటుంబానికి ఓనర్స్ అసోసియేషన్ తరఫున ఆర్థికసాయం అందజేశారు. మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.లక్ష విలువ చేసే చెక్కు అందించారు. నాయకులు దెబ్బెట మల్లేశ్, తోడేటి సదానందం, మారపెల్లి నవీన్, గోనె కుమారస్వామి, ఏలువాక సతీశ్, శంకర్, సుందిళ్ల నాగరాజు, వడ్లకొండ రాజు, గాదవేన రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దళితులకు 18శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



వినతిపత్రం ఇస్తున్న సురేందర్ సన్నీ

పెద్దపల్లిరూరల్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం దళితులకు 18శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మాదిగశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్‌సన్నీ కోరారు. పెద్దపల్లికి వచ్చిన మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారని సురేందర్ తెలిపారు. నాయకులు మంద భాస్కర్, అంజయ్య, రాజేందర్, శ్యాం, శ్రీకాంత్, ఆశిష్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత



నగదు అందజేస్తున్న మిత్రులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని సోమనపల్లికి చెందిన గంగాధరి దుబ్బయ్య గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మృతిచెందాడు. అంతర్గాం హైస్కూల్‌లో 1988–89లో పదో తరగతి చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20,500 అందజేశారు. పూర్వ విద్యార్థులు పూదరి సత్తయ్యగౌడ్, గుంట లక్ష్మణ్, ఇండిబిల్లి రవీందర్, ఉప్పులేటి నర్సయ్య, గరిమెళ్ల సురేశ్, దుర్గం రాములు, కృష్ణమూర్తి ఉన్నారు.

కరాటేలో 'మోడల్' విద్యార్థుల ప్రతిభ



అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సంతోష్

ముత్తారం: మండలంలోని ధర్యపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన దక్షిణ భారత కరాటే చాంపియన్ షిప్ ట్రోఫీలో ప్రతిభ కనబరిచారు. 7వ తరగతి చదువుతున్న కె.సహస్ర అండర్–12లో, 9వ తరగతి విద్యార్థిని బి.సహస్ర అండర్–14లో రజత పతకాలు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్, మాస్టర్ సమ్మయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

యూరియా వాడకం తగ్గించాలి

జూలపల్లి: ప్రస్తుత వర్షాకాలం సీజనులో మండల కేంద్రంతో పాటు 13 పంచాయతీల్లో సెప్టెంబర్ 10 వరకు 1041 టన్నుల యూరియా పంపిణీ చేశామని మండల వ్యవసాయాధికారి ప్రత్యూష తెలిపారు. ప్రస్తుత సీజనులో రైతులు 13,209 ఎకరాల్లో పంటలు వేయగా ఇందులో మొక్కజొన్న 55 ఎకరాలు, పత్తి 4406 ఎకరాలు. మిగతా విస్తీర్ణంలో వరి సాగు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం పొలాలు పొట్ట దశలో ఉన్నందున అధిక యూరియా వాడకంతో అగ్గితెగులు సోకే అవకాశం ఉంటుందని, రైతులు అవసరమైన మేరకే వాడాలని సూచించారు.

దివ్యాంగురాలికి సాయం

పెద్దపల్లిరూరల్: మానసిక, శారీరక దివ్యాంగురాలు కావ్యకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బాసటగా నిలిచారు. కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట (కూనారం)కు చెందిన కావ్యకు రూ.5వేలు వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు కొట్టె లక్ష్మయ్య చేతుల మీదుగా ఆదివారం అందించారు. సభ్యులు శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, వెంకటరెడ్డి, ఆతీఫ్, రాజమౌళి ఉన్నారు.



చికెన్ షాపుల ఎదుట లోపించిన పారిశుధ్యం.



మటన్ దుకాణాలకు వెళ్లే దారిలో నిలిచిన మురుగు నీరు

పారిశుధ్యంపై పర్యవేక్షణ కరువు

మంథని: మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. చెత్త సేకరణపై పర్యవేక్షణ కొరవడడంతో సక్రమంగా చెత్తను తొలగించడం లేదని, దీంతో ప్రజలకు అసౌకర్యం కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మున్సిపల్ పరిధిలోని చాలా వీధుల్లో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. కూరగాయలు, మటన్, చికెన్, చేపల మార్కెట్‌లో పారిశుధ్య లోపించి కంపు కొడుతోంది. మురుగు నీరు నిలిచి అసౌకర్యంగా ఉన్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలడంతో జనం సతమతం అవుతున్నారు. మున్సిపల్ అధికారుల తీరుపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అధికారులు దృష్టిసారించి పట్టణంలో పారిశుధ్య నిర్వహణను గాడిలో పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నేటి ఓటమే రేపటి విజయానికి సోపానం

జ్యోతినగర్: నేటి ఓటమే రేపటి విజయానికి సంకేతమని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు జనరల్ మేనేజర్ మనీష్ అగర్వాల్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్ జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఆన్ ది స్పాట్ చిత్రలేఖన పోటీల్లో హెచ్ఆర్ డీజీఎం ప్రవీణ్ కే చౌదరితో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చిన్నారుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు అధికారులు స్నేహలత, అనుపమ, ఆశిష్, ప్రిన్సిపాల్ జ్ఞాన్‌చంద్ పాల్గొన్నారు.



ప్రదర్శనలు తిలకిస్తున్న జీఎం మనీష్ అగర్వాల్

నిర్వహణలో నిర్లక్ష్యం.. నిధులు వృథా



లింగాపూర్‌లో శిథిలావస్థకు చేరిన సులభ్‌కాంప్లెక్స్



నిరుపయోగంగా నూతన బాక్సులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్‌లో అధికారుల అనాలోచిత నిర్ణయాలతో సంక్షేమానికి కేటాయిస్తున్న నిధులు వృథా అవుతున్నాయని నిర్వాసిత గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామంలో సింగరేణి షేప్ నిధులతో నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ (కమ్యూనిటీ టాయిలెట్స్) నిర్వహణ లేక ఇప్పటికే వాటికి డోర్లు, కిటికీలు విరిగిపోవడం, నీటి సౌకర్యం లేదు. పిచ్చిమొక్కలు పెరిగి విషప్రాణులు సంచరిస్తుండడంతో ప్రజలు వినియోగించుకునే దుస్థితి లేకుండా పోయింది. రూ.లక్షల నిధులతో నిర్మించిన సులభ్‌కాంప్లెక్స్ నిర్వహణపై నిర్లక్ష్యం వహించడంతో శిథిలావస్థకు చేరింది. అయితే మళ్లీ అదే ప్రాంగణంలో రూ.లక్షల వ్యయంతో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం గమనార్హం. నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ టాయిలెట్స్‌కు కనీసం నీటి సౌకర్యం కల్పించకపోవడంతో నిరుపయోగంగా మారింది. బస్టాండ్ వద్ద, పంచాయతీ కూడలిలో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తే అక్కడికి వచ్చే మహిళలు వాటిని వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికే గ్రామంలో అంతర్గత రహదారులు గుంతలమయంగా మారాయి. సీసీరోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై సింగరేణి ఉన్నతాధికారులు క్షేత్ర పరిశీలన చేపట్టి విచారించాలని ప్రజలు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

• అవార్డు బాధ్యత పెంచింది

సుల్తానాబాద్: జిల్లా లెవెల్ బెస్ట్ లెక్చరర్–2025 అవార్డు రావడం మరింత బాధ్యత పెంచిందని అవార్డు గ్రహీత లెక్చరర్ బండారి కమలాకర్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యాసంస్థల్లో లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఆదివారం ఆయనను సన్మానించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

• షిర్డీలో ఎలిగేడు సాయిభక్తుల స్వచ్ఛంద సేవ

ఎలిగేడు: మండల కేంద్రానికి చెందిన ఆధ్యాత్మిక వేత్త, షిర్డీసాయి భజన మండలి గౌరవాధ్యక్షుడు నలుమాచు రాణి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలం నుంచి సాయి భక్తులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు షిర్డీ వెళ్లారు. ఈ సందర్భంగా సాయిసేవలో పాల్గొంటూ నిరుపేద భక్తులకు నిత్యవసరాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కెసెట్టి లక్ష్మన్‌కుమార్, కట్కూరి చంద్రశేఖర్, జవ్వాజి వెంకన్న, జయశ్రీ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

• వేముల అశోక్‌కు గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు

గోదావరిఖనిటౌన్: స్థానిక కళాకారుడు అమేజింగ్ స్టార్, న్యూఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వేముల అశోక్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మార్కండేయకాలనీలో ఆదివారం సమావేశం నిర్వహించారు. 19న హైదరాబాద్ బేగంపేటలోని కంట్రీ క్లబ్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్టు న్యూఇండియా పార్టీ అధ్యక్షుడు జేవీరాజు తెలిపారు. ఎఫ్‌టీపీసీ ఇండియా బాధ్యులు చైతన్య జంగ, ప్రెసిడెంట్ వీఎస్ వర్మ, సెక్రటరీ కిరణ్ బేజాడి, మీడియా చైర్మన్ చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

• నియామకం

కాల్వశ్రీరాంపూర్: ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మండలశాఖ కార్యవర్గం ఎన్నికలు మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జిల్లా అధ్యక్షుడు నలుమాచు ప్రభాకర్ నేతృత్వంలో ఆదివారం నిర్వహించారు. అధ్యక్షురాలిగా ఇమ్మడి జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా యాంసాని జయ, కార్యవర్గ సభ్యులుగా తంగళ్లపల్లి వనజ, కోలేటి జ్యోతి, దేశు సుజాత, గుల్బం శారద, మంజుల, లత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా గౌరవాధ్యక్షుడు కోలేటి రమేశ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు వరప్రసాద్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రాఘవులు, అశోక్, జిల్లా అధ్యక్షురాలు మంచాల జ్యోతి, నాయకులు నార్ల రాజన్న, ఇమ్మడి సీను, భూమయ్య, ఈశ్వర్, లింగమూర్తి, రాజేందర్, కిరణ్, వేణు పాల్గొన్నారు.



ప్రధాన రోడ్డుపై మురుగు పరుగు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని మెయిన్‌రోడ్‌లో డ్రైనేజీల్లేవు. ఫలితంగా ఇళ్ల నుంచి వెలువడే వ్యర్థపు నీరంతా ఇలా నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రోడ్డుపై పారుతోంది. జిల్లా కేంద్రంగా మారిన పెద్దపల్లిలో మున్సిపల్ అధికారులు డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు, వ్యాపారులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వ్యాపారి విష్ణుమాలానీ తెలిపారు. తమ ఇంటి ఆవరణలోనే వ్యర్థపు నీటికోసం ఇంకుడుగుంత నిర్మించుకున్నామని పేర్కొన్నారు. డ్రైనేజీలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

ఒగ్గు కళాకారుడికి మహానంది అవార్డు



అవార్డు అందుకుంటున్న రాజమల్లు

ధర్మారం: మండలంలోని బొమ్మారెడ్డిపల్లికి చెందిన కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ ఒగ్గుపూజారి మక్కపెల్లి రాజమల్లుకు ఆదివారం మహానంది అవార్డు అందుకున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని రాజ్యలక్ష్మి కన్వెన్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన సాహితీ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ వారు కళాకారులకు అవార్డులు ప్రదానం చేశారు. ఒగ్గు కళాకారుడు మక్కపల్లి రాజమల్లుకు మహానంది అవార్డు అందించారు. 35ఏళ్లుగా ఒగ్గుకథలు, పట్నాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు కథల రూపంలో అవగాహన కల్పించడంలో రాజమల్లు చేసిన కృషికి ఈ అవార్డు అందించినట్లు సాహితి సాంస్కృతిక సంస్థ సభ్యులు తెలిపారు. సంస్థ ప్రతినిధులు బ్రహ్మశ్రీ అప్పినపెల్లి భాస్కరచారి, పోలోజు రాజుకుమార్ ఉన్నారు.

రెడ్డి సేవా సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సురేందర్‌రెడ్డి



అధ్యక్ష, ఉపాధ్యక్షులు సురేందర్‌రెడ్డి, కేకేరెడ్డి

మంథని: మంథని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మండల సత్యనారాయణరెడ్డి, అధ్యక్షుడిగా ముస్కుల సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కర్క కొండాల్‌రెడ్డి (కేకే రెడ్డి), ప్రధాన కార్యదర్శిగా యెలుక సత్యనారాయణరెడ్డి, సహాయ కార్యదర్శిగా ముసిపట్ల రమణారెడ్డి, కోశాధికారిగా మూల శేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా లంబు ప్రభాకర్‌రెడ్డి, గంట్ల పురేందర్‌రెడ్డి, బిల్ల రమణారెడ్డి, మాసిరెడ్డి రాజిరెడ్డి, మారం సత్యనారాయణరెడ్డి, లెక్కల కిషన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా చంద్రుపట్ల సుధాకర్‌రెడ్డి, బెల్లంకొండ గిరిధర్‌రెడ్డి, గీట్ల భరత్‌రెడ్డి వ్యవహరించారు.

జిల్లాలోని సమస్యలపై గళం ఎత్తాలి

రామగుండం: జిల్లాలో చోటుచేసుకున్న సమస్యల పరిష్కారానికి పాలకవర్గాన్ని ప్రశ్నించేందుకు ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) ఉద్యమించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొంతు ఆనంద్ అన్నారు. అంతర్గాం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆదివారం పీవైఎల్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పీవైఎల్‌ను రాష్ట్రంలో మరింత బలోపేతం చేయాలన్నారు. పీవైఎల్ జిల్లా కమిటీ ప్రతినిధులు కాసిపేట ధర్మేందర్, తిరుపతి, నల్ల తీగల రమేశ్, గొట్టె శంకర్, దూలం సతీశ్, నాగేశ్వరరావు, కనకరాజు, రాజయ్య, మల్లయ్య ఉన్నారు.

మండలవ్యాప్తంగా వర్షం

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణితో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. మండలంలో 42.6 మి.మీ వర్షపాతం నమోదైనట్లు మండల గణాంకాధికారి(ఎఎస్‌వో) ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు.

కళాశాల మైదానం బురదమయం



సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మురుగు నీరుతో బురదమయం అయిందని విద్యార్థులు, వాకర్స్ వాపోతున్నారు. వర్షం కురిసి నీరు నిలిచి ఉండడంతో బురదమయంగా మారడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వాకర్స్ కోరుతున్నారు.



ఓదెల: ఇటీవల ఓదెల గ్రామం నుంచి వయా మల్లన్న ఆలయం మీదుగా పెగడపల్లి వరకు డబుల్‌రోడ్డు పనులు ముమ్మరం అయ్యాయి. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణంలో భాగంగా రోడ్డును చదునుచేసి మట్టిని పోసి వెడల్పు చేశారు. రోడ్డుపై నాలుగు విద్యుత్ స్తంభాలు అలాగే ఉండటంతో ప్రయాణికులకు అగ్నిపరీక్షగా మారింది. పెగడపల్లి నుంచి ఓదెల వరకు వచ్చే ప్రభుత్వ ఉద్యోగులకు, మల్లన్న భక్తులకు, రైతులకు ఈ స్తంభాలు ప్రాణగండంగా మారాయి. విద్యుత్ శాఖాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్‌పై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై బీఆర్ఎస్ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ యువజన జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఇరికి మహేశ్ అన్నారు. యైటింక్లయిన్ కాలనీ ప్రెస్‌భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 21నెలల్లో దాదాపు రూ.900 కోట్లతో రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక అనవసర విమర్శలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని గుర్తించి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, మోత్కురి అవినాశ్, ఎండీ ఫయాజ్, సారయ్య నాయక్, సతీశ్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ యువజన నాయకులు

జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ప్రైమరీ స్కూల్‌లో ఆదివారం జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పలు మండలాలు, గ్రామాలకు చెందిన 191మంది బాలికలు, 177 మంది బాలురు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 25 నుంచి 28 దాకా జరుగుతాయని కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ప్రెసిడెంట్ ధర్మయ్య, రిటైర్డ్ పీఈటీ వైద కిష్టయ్య, తోట శంకర్, సురేందర్, రమేశ్, లక్ష్మణ్, షఫీ, రాజేందర్‌రెడ్డి, హరికృష్ణ, భాస్కర్, వెంకటేశ్, విష్ణు, శివాని, ప్రణయ్, మంజుల పాల్గొన్నారు.

నేడు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల నిరసన

గోదావరిఖని: సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల నిరసన సోమవారం ఉదయం 7గంటలకు స్థానిక జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు మహ్మద్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెరుగుదల, హెల్త్‌కార్డ్ రూ.8లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాలని, గ్రాట్యుటీ 2017 నుంచి రూ.20లక్షలు అమలు చేయాలని, మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని కోరుతూ నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన ఉంటుందన్నారు. కోల్‌ఇండియా రిటైర్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15న కలకత్తా ప్రధాన కార్యాలయం ఎదుట మహాధర్నా జరుగుతున్న క్రమంలో వారికి మద్దతుగా ఇక్కడ నిరసన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 98662 28075 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆర్థిక చేయూత



సాయం అందజేస్తున్న స్నేహితులు

పెద్దపల్లిరూరల్: పట్టణ శివారు చందపల్లి గ్రామానికి చెందిన జాపతి రాజేందర్ అనారోగ్యంతో ఇటీవల చనిపోయాడు. రాజేందర్‌తో కలిసి 2003–04లో పదో తరగతి చదివిన మిత్రులు సేకరించిన రూ.20వేలు ఆదివారం వారి కుటుంబీకులకు అందజేశారు. భాస్కర్, తిరుపతి, సతీశ్, శ్రావణ్, గణేశ్, కుమార్, రోహిత్, నాగరాజు, సందీప్, సతీశ్‌కుమార్ ఉన్నారు.

శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు

రామగుండం: రామగుండం బైపాస్ రోడ్డు ఎదురుగా శ్రీరామునిగుండాల కొండపై స్వయంభూగా వెలిసిన రామాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో 108 అడుగుల ఎత్తులో శ్రీపంచముఖ హనుమాన్ భారీ విగ్రహ ప్రతిష్ఠాపన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. విగ్రహ ప్రతిష్ఠాపన చేసే ప్రదేశంలో రెండో అంతస్తులో ప్రత్యేక మిషనరీ సాయంతో సిమెంట్ కాంక్రీట్ స్లాబ్ పనులు పూర్తయ్యాయి.



కొనసాగుతున్న పనులు